దావోస్‌లో జరుగుతున్న డబ్ల్యూఈఎఫ్ సదస్సులో పలువురు కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

రాష్ట్రంలో 'యూనిలివర్' పెట్టుబడి

కామారెడ్డిలో పామాయిల్, సీసా మూతల యూనిట్ల ఏర్పాటు

ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న సంస్థ

హైదరాబాద్, జనవరి 21 (నమస్తే తెలంగాణ): ప్రముఖ ఎఫ్ఎంసీజీ కంపెనీ 'యూనిలివర్' తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. కామారెడ్డిలో పామాయిల్ తయారీ, రిఫైనింగ్ యూనిట్‌తో పాటు బాటిల్ క్యాప్‌ల (సీసా మూతల) తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రపంచ వాణిజ్య వేదిక (డబ్ల్యూఈఎఫ్) సదస్సు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచ ప్రఖ్యాతి పేరొందిన 'యూనిలివర్' మన దేశంలో హిందుస్థాన్ యూనిలివర్ పేరుతో కార్యకలాపాలు సాగిస్తున్న విషయం తెలిసిందే. 'యూనిలివర్' గ్లోబల్ సీఈవో హీన్ షూమేకర్‌తోపాటు ఆ కంపెనీ చీఫ్ సప్లైచైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి జరిపిన చర్చల అనంతరం ఈ ఒప్పందం ఖరారైనట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

స్కైరూట్ రూ.500 కోట్ల పెట్టుబడి

డబ్ల్యూఈఎఫ్ సదస్సులో పాల్గొంటున్న సీఎం రేవంత్‌రెడ్డి బృందం మంగళవారం తెలంగాణ పెవిలియన్‌లో వివిధ కంపెనీల ప్రతినిధులతో సమావేశమైంది. ఈ సందర్భంగా తెలంగాణలో ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ యూనిట్ ఏర్పాటుకు 'స్కైరూట్' కంపెనీ ముందుకొచ్చింది. రూ.500 కోట్ల పెట్టుబడితో ఈ యూనిట్‌ను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నది. సప్లయ్ చైన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్నోవేషన్ రంగాల్లో ఖ్యాతి పొందిన 'ఎజిలిటీ లాజిస్టిక్స్' కంపెనీ వైఎస్ చైర్మన్ తారెక్ సుల్తాన్‌తో రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు భేటీ అయ్యారు.

మార్కెట్‌కు ట్రంప్ సెగ



ముంబై, జనవరి 21: దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలకు లోనయ్యాయి. ఉదయం ఆరంభంలో లాభాల్లో కదలాడినా.. ఆ తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,235.08 పాయింట్లు లేదా 1.60 శాతం కోల్పోయి 75,838.36 వద్ద ముగిసింది. ఒకానొక దశలోనైతే 1,431.57 పాయింట్లు పడిపోయింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 320.10 పాయింట్లు లేదా 1.37 శాతం దిగజారి 23,024.65 వద్ద స్థిరపడింది. గత ఏడాది జూన్ 6 తర్వాత ఈ స్థాయికి సూచీ రావడం ఇదే తొలిసారి. కాగా, ఇంట్రా-డేలో నైతే 367.90 పాయింట్లు పతనమైంది.

ఇదీ సంగతి..

అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మళ్లీ వాణిజ్య యుద్ధానికి తెరతీస్తారన్న అంచనాలు మార్కెట్ సెంటిమెంట్‌ను ఒక్కసారిగా దెబ్బతీశాయి. అగ్రరాజ్య రక్షణాత్మక ధోరణులతో ఇతర దేశాల ఆర్థికావకాశాలు క్షీణిస్తాయన్న భయాందోళనలు మదుపరుల్లోనూ చెలరేగాయి. ఫలితంగా స్టాక్ మార్కెట్లలో అలజడి చోటుచేసుకున్నది. నిజానికి ఎన్నికల ప్రచారంలోనే పొరుగు దేశాల నుంచి తమ దేశంలోకి దిగుమతయ్యే వస్తూత్పత్తులపై సుంకాలను 10 నుంచి 20 శాతం విధిస్తామని, చైనా నుంచి వస్తున్నవాటికైతే టారీఫ్‌లు 60 శాతంగా ఉంటాయని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడూ ట్రంప్.. సుంకాల సమరానికి కాలు దువ్విన సంగతి విదితమే. ఈ క్రమంలో ఇప్పుడూ అదే సంకేతాలు వస్తున్నాయి. వచ్చే నెల మొదలు కెనడా, మెక్సికోల నుంచి జరిగే దిగుమతులపై దాదాపు 25 శాతం సుంకాలు విధించే యోచనలో ఉన్నామని ట్రంప్ సోమవారం ప్రకటించారు. ఆ రెండు దేశాల నుంచి అమెరికాలోకి పెద్ద ఎత్తున అక్రమ వలసలు జరుగుతున్నాయని, నార్కోటిక్స్ వస్తున్నాయని ట్రంప్ ఆరోపిస్తున్నారు. వీటిని అరికట్టేందుకే సుంకాలను పెంచాలని చూస్తున్నట్టు చెప్పారు. మున్ముందు ఇతర దేశాలపైనా ట్రంప్ ఇదే దుందుడుకు వైఖరి ఉంటుందన్న అంచనాలొస్తున్నాయి.

రంగాలవారీగా..

రియల్టీ రంగ షేర్లు గరిష్ఠంగా 4.22 శాతం నష్టపోయాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్ 3.99 శాతం, సర్వీసెస్ 2.86 శాతం, పవర్ 2.63 శాతం, టెలికం 2.52 శాతం చొప్పున తగ్గాయి. జొమాటో షేర్ విలువ అత్యధికంగా 10.92 శాతం పడిపోగా.. ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్బీఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ షేర్లూ పతనమయ్యాయి. ఇక ఆసియా మార్కెట్లలో జపాన్, హాంకాంగ్ సూచీలు లాభపడగా.. చైనా, దక్షిణ కొరియా ఇండెక్స్‌లు నష్టపోయాయి. కాగా, విదేశీ సంస్థాగత మదుపరులు ఒక్కరోజే రూ.5,920 కోట్ల పెట్టుబడుల్ని వెనక్కి తీసుకున్నట్టు స్టాక్ ఎక్స్ఛేంజ్ గణాంకాలు చెప్తున్నాయి.

మార్కెట్ విలువ డౌన్

స్టాక్ మార్కెట్ల భారీ నష్టాలతో ఆయా కంపెనీల మార్కెట్ విలువ కూడా అదే రీతిలో క్షీణించింది. ఈ ఒక్కరోజే మదుపరుల సంపద రూ.7.52 లక్షల కోట్లు ఆవిరైపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ. 7,52,520.34 కోట్లు తరిగిపోయి రూ.4,24,07, 205.81 కోట్లు లేదా 4.90 ట్రిలియన్ డాలర్లకు పరిమితమైంది. బీఎస్ఈలో మొత్తం 4,088 షేర్లు ట్రేడ్ అవగా, 2,881 షేర్లు నష్టపోయాయి. మిడ్ క్యాప్ 2 శాతం, స్మాల్ క్యాప్ 1.94 శాతం చొప్పున నిరాశపర్చాయి.

నష్టాలకు ప్రధాన కారణాలు

- అమ్మకాల ఒత్తిడిలో మదుపరులు
- వాణిజ్య యుద్ధం దిశగా ట్రంప్ అడుగులు
- అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చిత వాతావరణం
- భారత్ నుంచి తరలిపోతున్న విదేశీ సంస్థాగత పెట్టుబడులు
- డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనం

ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్!

పరిచయం చేసే యోచనలో సెబీ • గ్రే మార్కెట్ కార్యకలాపాలకు చెక్ పెట్టడానికే

ముంబై, జనవరి 21: గ్రే మార్కెట్ కార్యకలాపాల నిరోధానికి ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌ను పరిచయం చేసే యోచనలో మార్కెట్ రెగ్యులేటర్ సెబీ ఉన్నది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)లో కేటాయించిన షేర్లను ఇన్వెస్టర్లు వెంటనే అమ్ముకునేలా ఓ వ్యవస్థను తీసుకురావాలనుకుంటున్నట్టు సెబీ చైర్‌పర్సన్ మదాబీ పురీ బచ్ మంగళవారం ఇక్కడ తెలిపారు. తద్వారా గ్రే మార్కెట్ కార్యకలాపాలకు చెక్ పెట్టాలని చూస్తున్నట్టు చెప్పారు. రెండు అగ్రశ్రేణి ప్రాక్సీ అడ్వైజరీ సంస్థలు ఈ పనిలోనే నిమగ్నమయ్యాయని, త్వరలోనే ఓ పోర్టల్ ప్రారంభం కావచ్చన్నారు. సదరు లావాదేవీలన్నీ ఇందులో నిక్షిప్తమవుతాయని, కంపెనీల్లో పాలనాపరమైన ప్రమాణాలను నిర్వహించడంలోనూ ఇది దోహదపడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

సెబీ ఏం చేస్తున్నదంటే..

ఇటీవలికాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లలోకి పెద్ద ఎత్తున ఐపీవోలు వస్తున్న విషయం తెలిసిందే. అలాగే లిస్టింగ్ రోజున భారీ లాభాలనూ నమోదు చేస్తున్న సంగతీ విదితమే. కానీ దీనికి కారణం గ్రే మార్కెట్ కార్యకలాపాలేనని సెబీ అంటున్నది. ఐపీవో ముగిసిన దగ్గర్నుంచి షేర్లు స్టాక్ మార్కెట్లలో నమోదు కావడానికి మధ్య ప్రస్తుతం 3 రోజుల విరామం ఉంటున్నది. ఈ సమయంలో ఇన్వెస్టర్లు, ఆథరైజ్డ్ కాని డీలర్ల నడుమ అనధికార, నియంత్రణలేని క్రయవిక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వీటినే గ్రే మార్కెట్ కార్యకలాపాలుగా పేర్కొంటున్నారు. అందుకే అనధికారికంగా జరుగుతున్న ఈ లావాదేవీలకు.. మదుపరులు కోరుకుంటే సక్రమ రీతిలో ఎందుకు జరుగడానికి అవకాశం ఇవ్వొద్దని ఆలోచించామని బచ్ చెప్తున్నారు. ఐపీవోలో షేర్ల కేటాయింపు జరిగిందంటే అది లీగలేనని, వాటిని అమ్ముకునే హక్కు కొన్నవారికి ఉంటుందని చెప్పారు. అందులో భాగంగానే ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌కు అనుమతిచ్చే దిశగా వెళ్తున్నట్టు తెలిపారు.

బ్రాండ్లలో మేటి.. భారతీయ ఐటీ

అత్యంత విలువైన సంస్థల్లో టీసీఎస్, ఇన్ఫీ, హెచ్‌సీఎల్

బ్రాండ్ ఫైనాన్స్ తాజా నివేదికలో వెల్లడి



న్యూఢిల్లీ, జనవరి 21: దేశీయ ఐటీ దిగ్గజాలు అంతర్జాతీయ స్థాయిలో మరోసారి సత్తాచాటాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యంత విలువైన సంస్థల జాబితాలో ఐదు సంస్థలు చోటు దక్కించుకున్నాయి. వీటిలో టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో, టెక్ మహీంద్రాలు ఉన్నాయని బ్రాండ్ ఫైనాన్స్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అంతర్జాతీయంగా టాప్-10 విలువైన సంస్థల్లో అమెరికా ఎప్పటిలాగే 40 శాతంతో తొలిస్థానంలో నిలిచింది. 36 శాతం వాటాతో భారత్ ఆ తర్వాతి స్థానంలో నిలిచినట్లు వెల్లడించింది. యూఎస్ టెక్నాలజీ దిగ్గజం యాక్సెంచర్ వరుసగా ఏడోసారి అత్యంత విలువైన సంస్థగా తన స్థానాన్ని కొనసాగించింది. దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 21.3 బిలియన్ డాలర్ల బ్రాండ్ విలువ(11 శాతం ఎగబాకింది)తో రెండో స్థానం దక్కించుకున్నది. వరుసగా నాలుగోసారి ఈ స్థానాన్ని దక్కించుకోవడం విశేషం. మరోవైపు, 2025లో అత్యంతవేగవంతమైన ఐటీ సర్వీసుల బ్రాండ్‌గా హెచ్‌సీఎల్ టెక్నాలజీ అవతరించిందని పేర్కొంది. గడిచిన ఐదేండ్లుగా తొలిస్థానంలో ఉన్న ఇన్ఫోసిస్‌ను వెనక్కినెట్టి హెచ్‌సీఎల్ ఈ స్థానాన్ని దక్కించుకున్నదని బ్రాండ్ ఫైనాన్స్ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. మొత్తం ఐటీ విలువల్లో 36 శాతం వాటాతో భారత్ రెండోస్థానంలో కొనసాగుతున్నది. గత కొన్నేండ్లుగా నిరాశాజనక పనితీరు కనబరిచిన అమెరికా మార్కెట్ తిరిగి పుంజుకోవడం దేశీయ ఐటీ సంస్థలకు కలిసొచ్చిందని, ముఖ్యంగా నూతన ఆర్డర్లు రావడంతో దేశీయ ఐటీ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొంది. మూడోస్థానంలో నిలిచిన ఇన్ఫోసిస్ బ్రాండ్ విలువ 15 శాతం ఎగబాకి 16.3 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. ఇదే స్థానంలో కొనసాగడం వరుసగా నాలుగోసారి. ఇన్ఫోసిస్ సీఈవో పరేఖ్ నాయకత్వంలో సంస్థ అన్ని విభాగాల్లో రాణిస్తున్నదని, పనితీరు మెరుగుపడటంతోపాటు ఇన్నోవేషన్‌లో దూసుకుపోతున్నదని పేర్కొంది. అలాగే హెచ్‌సీఎల్ టెక్నాలజీ బ్రాండ్ విలువ 17 శాతం ఎగబాకి 8.9 బిలియన్ డాలర్లకు చేరుకోగా, విప్రో విలువ 6 బిలియన్ డాలర్లు కాగా, టెక్ మహీంద్రా కూడా టాప్-10లో చోటు దక్కించుకున్నాయి. అలాగే టాప్-25 గ్లోబల్ ర్యాకింగ్ సంస్థల్లో తొలిసారిగా హెక్సావేర్ టెక్నాలజీ ప్రవేశించింది.

హెచ్‌సీఎల్ టెక్ విస్తరణ

హైదరాబాద్, జనవరి 21: హెచ్‌సీఎల్ టెక్నాలజీ..హైదరాబాద్‌లో నూతన సెంటర్‌ను ప్రారంభించింది. అంతర్జాతీయ క్లయింట్లకు కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్రాన్స్‌మిషన్ సొల్యూషన్స్ సేవలు అందించాలనే ఉద్దేశంతో నగరంలో కొత్తగా సెంటర్‌ను ఆరంభించినట్లు కంపెనీ సీఈవో, ఎండీ సీ విజయకుమార్ తెలిపారు. హై-టెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో 5 వేల మంది కూర్చోవడానికి వీలుంటుందన్నారు.

విప్రో కన్స్యూమర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్

హైదరాబాద్, జనవరి 21: విప్రో అనుబంధ సంస్థయైన విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ సంస్థ..హైదరాబాద్‌లో ఐవోటీ ఆధారిత ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. రాష్ట్రంలో అత్యాధునిక లైటింగ్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ సెంటర్‌ను నెలకొల్పినట్లు, దేశంలో ఇది రెండో సెంటర్‌ని కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ అనూజ్ ధీర్ తెలిపారు.

రామడుగు మండలం మోతెలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

గ్రామ సభలను పరిశీలించిన కలెక్టర్

చొప్పదండి/ రామడుగు/ కొత్తపల్లి, జనవరి 21 : జిల్లాలోని పలు మండలాల్లో సోమవారం జరిగిన గ్రామ సభలను కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. చొప్పదండి మండలం భూపాలపట్నం, రామడుగు మండలం మోతె, కొత్తపల్లి మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో జరిగిన సభల్లో పాల్గొని మాట్లాడారు. అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తోందని, జాబితాల్లో అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చని సూచించారు. ఆయాచోట్ల అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, తదితరులు పాల్గొన్నారు.

చురుకుగా సభల నిర్వహణ : కలెక్టర్

కలెక్టరేట్, జనవరి 21 : సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టిన గ్రామ, వార్డు సభల నిర్వహణ జిల్లాలో చురుకుగా కొనసాగుతుందని, కలెక్టర్ పమేలా సత్పతి స్పష్టం చేశారు. ప్రజాపాలన గ్రామ,వార్డు సభల పురోగతిపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు కలిసి హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడారు. నిర్దేశించిన గడువులోపు గ్రామసభలు/వార్డు సభలు పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు.

సైకిల్‌పైనే విధులకు హాజరు

కార్పొరేషన్, జనవరి 21 : కరీంనగర్ నగరపాలక సంస్థలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఈఈ)గా పని చేస్తున్న రొడ్డ యాదగిరి తనకు బల్దియా నుంచి వాహనం కేటాయించకపోవడం, తనకంటే కిందిస్థాయి వారికి కేటాయించడంతో తన దైన తీరులో నిరసన కొనసాగిస్తున్నారు. మంగళవారం నుంచి చేపడుతున్న వార్డు సభలకు సైకిల్‌పైనే తిరుగుతూ హాజరవుతున్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

కొత్తపల్లి, జనవరి 21 : రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మై భారత్- నెహ్రూ యువ కేంద్రం కరీంనగర్ ఆధ్వర్యంలో మంగళవారం యువకులకు నగరంలో అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సీఐ రమేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించడంతోపాటు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. అలాగే, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, కారులో వెళ్తే తప్పకుండా సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిప్యూటీ రీజనల్ మేనేజర్ భూపతిరెడ్డి, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి ఎం వెంకట్‌రాంబాబు, ప్రోగ్రాం అధికారి రవీందర్ పాల్గొన్నారు.

కేంద్రమంత్రికి డైరీ బహూకరణ

కొత్తపల్లి, జనవరి 21 : టీఎస్జీవో నూతన సంవత్సర-2025 డైరీని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు మంగళవారం టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంగెం లక్ష్మణరావు, ఇతర నాయకులు అందించారు. ఈ మేరకు కరీంనగర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఉన్నదున్నట్టు అంటే సహనం కోల్పోతున్నరు

తిమ్మాపూర్, జనవరి 21 : కాంగ్రెస్ నాయకుల వైఖరిపై తమ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఉన్నదున్నట్టు అంటే.. ఆ పార్టీ నాయకులు సహనం కోల్పోయి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు వంతడుపుల సంపత్, పాశం అశోక్‌రెడ్డి మండిపడ్డారు. ఎవరి చరిత్ర ఏంటో అందరికీ తెలుసని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రసమయి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని ఏ అవినీతి మరక లేకుండా పాలించారని.. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మొదటి ఏడాదిలోనే అవినీతి చేయడం లేదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ షాడో ఎమ్మెల్యే దళిత బిడ్డకు ఫోన్ చేసి ఇసుక దందా డబ్బులు అడిగింది నిజం కాదా? అని నిలదీశారు. ఎవరు దందా చేస్తున్నది కనిపించడం లేదా అని సూటిగా అడిగారు. అధికారం రాగానే రమణారెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. మీ ఎమ్మెల్యే మీకు నేర్పిన సంస్కారం ఇదేనా? అని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు వడ్లూరు శంకర్, బోయిని తిరుపతి, పెట్టం రమేశ్, బొర్ర రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

స్మార్ట్‌సిటీ పనులను ప్రాజెక్టులను పరిశీలిస్తున్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

స్మార్ట్ సిటీ పనులు పరిశీలించిన కేంద్రమంత్రి

కార్పొరేషన్, జనవరి 21 : ఈ నెల 24న కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ కరీంనగర్‌లో ప్రారంభించనున్న స్మార్ట్‌సిటీ పథకం అభివృద్ధి పనులను మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ మేయర్ వై సునీల్‌రావుతో కలిసి పరిశీలించారు.అంబేద్కర్ స్టేడియంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్, మల్టీపర్పస్ స్కూల్ పార్కు, హౌసింగ్‌బోర్డు కాలనీ రిజర్వాయర్ పరిధిలో పైలెట్ ప్రాజెక్టుగా చేపడుతున్న 24 గంటల మంచినీటి సరఫరా, ప్రభుత్వ పాఠశాలల్లో ఈ-క్లాస్ రూంలు, బహిరంగ సభా స్థలం, డంప్‌యార్డును పరిశీలించారు. కేంద్ర మంత్రి పర్యటన దృష్ట్యా ఈ అభివృద్ధి పనుల్లో మిగిలినవి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రారంభించే ప్రాజెక్టుల సంబంధించి పూర్తిస్థాయిలో ఓ రూట్ మ్యాప్ సిద్ధంగా ఉంచాలని సూచించారు. నగరానికి సమస్యగా ఉన్న డంప్‌యార్డును పరిశీలిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ చాహత్ భాజ్‌పాయ్, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఆర్ కళాశాల సెమిస్టర్ ఫలితాలు విడుదల

కమాన్‌చౌరస్తా, జనవరి 21 : జిల్లా కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ అటానమస్ కళాశాల యూజీ మూడో, ఐదో సెమిస్టర్ ఫలితాలను ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్, అధ్యాపకుల బృందంతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మూడో సెమిస్టర్‌లో 1215 మందికి 646 మంది (53.17 శాతం), ఐదో సెమిస్టర్‌లో 1197 మందికి 768 మంది విద్యార్థులు (64.16 శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. విద్యార్థులు exambranch.com వైబ్‌సైట్‌లో తమ ఫలితాలను చూసుకోవచ్చని తెలిపారు. ఇక్కడ వైస్ ప్రిన్సిపాల్ నితిన్ పాఠక్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు టీ కరుణాకర్, డాక్టర్ ఎం మల్లారెడ్డి, టీజీసీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కమాన్‌చౌరస్తా, జనవరి 21 : తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్‌లో కార్మిక, ఉపాధి శిక్షణ, కార్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ నుంచి అర్హత కలిగిన వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిజీ ఐలాండ్‌లో నిర్మాణ, ఐటీ, అకౌంట్స్‌లో ఖాళీలున్నాయని, అభ్యర్థులు కనీస విద్యార్హతలతో పాటు అనుభవం, ఆంగ్లంలో నైపుణ్యతతో 25-35 సంవత్సరాల మధ్య వయసు గల వారు అర్హులని తెలిపారు. ఈనెల 24న జిల్లా కేంద్రంలోని నెహ్రూయువజన కేంద్రంలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 73967 60224, 9440051452 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

WATCH & ENJOY RELOADED VERSION IN THEATRES
మల్టిప్లెక్స్ టికెట్ ధర : ~~295~~/- 150/-, ~~350~~/- 200/-
సింగిల్ స్క్రీన్స్ టికెట్ ధర : 112/-, 90/-, 55/-,
PUSHPA RULES THE BOX OFFICE
పుష్ప 2 THE RULE
49వ రోజు
సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.00,2.00,6.00,10.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విమల్ 70 - బాలానగర్ 8.00AM 64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditioned
రాజధాని 70- దిల్‌సుఖ్‌నగర్ 10.30,2.30,6.30,10.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR వెస్టఫ్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
Cinépolis లూలూ మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్
Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
AMB ఎఎంఆర్ - మౌలాలి
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్
ASIAN ఎం.జె.ఆర్-నారపల్లి
ASIAN లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
MOVIETIME యస్ఎల్‌టి - గచ్చిబౌలి
TIVOLI టివోలి - సికింద్రాబాద్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
పివిఆర్‌యస్2 - వరంగల్
జెమినీ ఎ/సి - వరంగల్
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
కెవియస్ (అదిత్య) - ఖమ్మం 11.00AM
పివిఆర్ వేణు - నిజామాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
శ్రీనివాస ఎ/సి- జగిత్యాల
వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్
కమల 70 ఎ/సి - బైంసా
శాంతి 70 ఎ/సి - మరిపెడ
రంగ ఎ/సి - కోదాడ
దర్శన్ 70 ఎ/సి - కామారెడ్డి
స్రీయస్ గెలాక్సీ ఎ/సి - ఖమ్మం
శ్రీసాయిరాం ఎ/సి - ఖమ్మం
వెంకటేశ్వర - కరీంనగర్ 11.00AM
నటరాజ్ ఎ/సి - నిజామాబాద్
హిందీ వెర్షన్
C